www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

శుక్రవారం,14, 06, 2024
హైదరాబాద్

సంపుటి: 2 సంచిక: 241

## రాష్ట్రవ్యాప్తంగా 150... 2
# మహిళా శక్తి క్యాంటీన్లు



- మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే శక్తి క్యాంటీన్లు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



## ఆ కెనాల్‌కు..
# పేరు మారుస్తాం

*సీతారామ ప్రాజెక్టు కెనాల్కు రాజీవ్ కెనాల్ పేరు పెడతాం*

- రూ.2654 కోట్లతో అయ్యే ప్రాజెక్టును రూ.20 వేల కోట్లకు పెంచింది
- బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ను పరిశీలించిన మంత్రులు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** త్వరలో సీతారామ ప్రాజెక్టు పేరు మారుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గడిచిన ఆరు నెలల్లో తాను చాలా ప్రాజెక్టులను సందర్శించానని, గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని, రీడిజైన్ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తయ్యాక సీతారామ ప్రాజెక్టు కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ...మిగతా 2 లో



## ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

- ఏపీ నేరస్తుల తయారీ కేంద్రం
- ఇప్పుడు హత్యారాజకీయాలకు నెరవు
- ఎవర్నీ వదిలిపెట్టం
- దేనికైనా టైమ్ వస్తుంది
- శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** గతంలో ఎన్నో ఎన్నికలు చూశామని.. ఈసారి ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం సాధించామని చెప్పారు. కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. అలిపిరి వద్ద క్లైమోర్ ...మిగతా 2 లో





## కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యతల స్వీకరణ

- కిషన్‌రెడ్డికి బొగ్గు,గనులశాఖ బాధ్యతలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్

2

## కాళేశ్వరం అవినీతి కేసులో
# హరీశ్ రావుకు నోటీసులు?



- కొనసాగుతున్న విచారణ
- అఫిడవిట్ పూర్తయ్యాక ప్రజలతో మమేకం
- తేల్చేసిన నిపుణుల కమిటీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలపై ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. విచారణ జరుగుతున్న సమయంలోనే కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్.. ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. జూలై రెండో వారం లేదా ఆ తరువాత హరీష్ రావును విచారణకు పిలవనున్నట్లు తెలుస్తోంది. అఫిడవిట్ విచారణ పూర్తయిన తర్వాత ప్రజా ప్రతినిధులను విచారించాలని కమిషన్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. అందులోనూ.. ముందుగా నీటి పారుదల శాఖ మంత్రిని.. ఆ తరువాత మాజీ సీఎం కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ పిలవనున్నారు. టెక్నికల్ అంశాలు పూర్తిగా సిద్ధమైన తర్వాతే ప్రజా ప్రతినిధులకు కమిషన్ నోటీసులు ఇవ్వనుంది.

జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ గురువారం రోజున నీటిపారుదల శాఖలోని హైడ్రాలజీ విభాగం ఇంజనీర్లతో పాటు కమిషన్‌కు సహకరించేందుకు ఏర్పాటైన నిపుణుల కమిటీ సభ్యులను విచారించింది. నిపుణుల కమిటీ ఇప్పటికే బ్యారేజీలకు చేసిన తనిఖీ నివేదికను కమిషన్‌కు సమర్పించింది. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గత బీఆర్ఎస్ సర్కార్ ఒత్తిడి చేసిందంటూ జస్టిస్ చంద్రఘోష్ ....మిగతా 2 లో

## 2 పాఠ్యపుస్తకాల ముందుమాటలో సీఎంగా కేసీఆర్ పేరు

- వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు






## నీట్ పరీక్షలో..
# గ్రేస్ మార్కులు రద్దు

- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- నీట్ పై వివాదంలో వేళ కేంద్రం కీలక నిర్ణయం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** దేశంలోని వైద్యకళాశాలల్లో మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-యూజీ పరీక్షలో ఇకపై గ్రేస్ మార్కులు ఉండబోవని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అదేవిధంగా నీట్ కౌన్సెలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని తెలిపింది. నీట్-యూజీ 2024 ఫలితాలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో గురువారం(జూన్ 13న) విచారణ జరిగింది. ఈ సందర్భంగా.. నీట్ ఫలితాల్లో 1563 మందికి ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దుచేస్తామని, వారికి మళ్లీ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 557 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో 4,750 కేంద్రాల్లో నీట్ యూజీ-2024 ప్రవేశ పరీక్షను మే 5న నిర్వహించిన ....మిగతా 2 లో

## లాసెట్‌లో 72.66 శాతం పాస్ 2

- 20,237 మంది అబ్బాయిలు క్వాలిఫై
- 9017 మంది అమ్మాయిలు
- నలుగురు ట్రాన్స్ జెండర్లు క్వాలిఫై
- ఎల్ఎల్‌బీలో టాప్ టెన్ లో అందరూ అబ్బాయిలే





## ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేసిన
# తీన్మార్ మల్లన్న, నవీన్‌కుమార్‌రెడ్డి

*ఇరిరువురితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం*

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఇటీవల జరిగిన నల్గొండ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్న, నవీన్ కుమార్‌రెడ్డిలు శాసనమండలిలోకి అడుగుపెట్టారు. గురువారం వీరిరువురితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. తీన్మార్ మల్లన్న ప్రమాణస్వీకారానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పాలమూరు ....మిగతా 2 లో

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.vishalabharathi.com
epaper: vishalabharathi.com
జనరల్ న్యూస్

శుక్రవారం
14,06,2024
హైదరాబాద్

# నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులు రద్దు

**మొదటిపేజీ తరువాయి :**
సంగతి తెలిసిందే. ఈసారి పరీక్షకు రికార్డు స్థాయిలో మొత్తం 23.30 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోయిన కారణంగా.. పరీక్ష రాసినవారిలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు కేటాయించారు. గ్రేస్ మార్కుల కేటాయింపుపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద దుమారమే రేగింది.

### ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్ష..

నీట్ ఫలితాల్లో అక్రమాలపై ఆరోపణలు రావడంతో.. స్పందించిన కేంద్రం వెంటనే నలుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని వేసింది. ఈ కమిటీ విచారణ జరిపి కేంద్రానికి నివేదిక సమర్పించింది. కమిటీ ఇచ్చిన నివేదికలోని నిర్ణయాలను కేంద్రం జూన్ 13న సుప్రీం కోర్టుకు వివరించింది. పరీక్ష సమయంలో కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేస్తున్నట్లు కోర్టుకు వెల్లడించింది. ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపింది. జూన్ 23న పరీక్ష నిర్వహించి జూన్ 30లోగా ఫలితాలను ప్రకటి స్తామని సుప్రీం కోర్టులో కేంద్రం స్పష్టం చేసిం ది. ఆ విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష ఫలితా లు వెలువడిన తర్వాతే కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయడం ఆసక్తిలేని విద్యార్థులు గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చని కేంద్రం పేర్కొంది.

### కౌన్సెలింగ్‌పై స్టేకు సుప్రీం నిరాకరణ..

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై దాఖలైన పిటిషన్లపై జూన్ 13న విచారణ జరిపిన సుప్రీంకోర్టు వెబ్‌కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని స్పష్టం చేసింది . ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచార ణను జులై 8కి వాయిదా వేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 6 నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభంకానుంది. జూన్ 12న ఇదే అంశంపై ఢిల్లీ హైకోర్టులోనూ విచారణ జరిగింది. ఢిల్లీ హైకోర్టు కూడా కౌన్సెలింగ్‌పై స్టేను నిరాకరిస్తూ..తదుపరి విచారణనకు జులై 5కి వాయిదావేసిన సంగతి తెలిసిందే.

### ఆరుగురు టాపర్ల వివాదమే కారణం..

ఈ ఏడాది మే 5న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ యూజీ -2024 పరీక్షకు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. నీట్ యూజీ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జూన్ 4న వెల్లడించింది. ఫలితాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఏకంగా 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. అందులోనూ హర్యానాలో ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఒకేసారి ఒకే కేంద్రం నుంచి ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫిజిక్స్ వాలా విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పాండే పిటిషన్‌తో పాటు మరో రెండు పిటిషన్లపై జూన్ 13న విచారణ సుప్రీంకోర్టు విచారణ జరిపింది.

### పేపర్ లీకైనట్లు కాదు - ఎన్టీప డీజీ68

నీట్ యూజీ 2024 ప్రవేశ పరీక్షలో 63 అవకతవకలకు పాల్పడినట్లు తేలిందని ఎన్‌టీఏ డీజీ సుబోధ్ సింగ్ తెలిపారు. వారిలో 23 మందిని పరీక్ష సమయంలోనే డిబార్ చేశామన్నారు. మిగిలిన 40 మంది విద్యార్థుల ఫలితాలను హెూల్డ్‌లో ఉంచామని ఆయన తెలిపారు. కేవలం కొంతమంది అవకతవకలకు పాల్పడినంత మాత్రానా పరీక్ష పేపర్ లీక్ అయినట్లు కాదని ఆయన స్పష్టంచేశారు. ఇలాంటి ఆరోపణల వల్ల నీట్ పరీక్ష విశ్వసనీయత ఏమాత్రం దెబ్బతినదని సుబోధ్‌సింగ్ అన్నారు.

# లాసెట్‌లో 72.66 శాతం పాస్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** లాసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. మాసబ్ ట్యాంక్ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ లింబాద్రి, ఓయూ ఇన్ చార్జీ వీసీ దాన కిశోర్ ఈ ఫలితాలను ప్రకటించారు. మూడేండ్ల లాసెట్, ఐదేండ్ల లాసెట్, పీజీఎల్ సెట్ కు మొత్తం 50,684 దరఖాస్తులు వచ్చాయి. కాగా పరీక్షకు 40,268 మంది హాజరయ్యారు. ఇందులో 29,258 మంది క్వాలిఫై అయ్యారు. లాసెట్ లో మొత్తం 72.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో 20,237 మంది అబ్బాయిలు క్వాలిఫై అవ్వగా 9017 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు. మూడేండ్ల లాసెట్ లో టాప్ టెన్ లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా ఈ పరీక్షకు మొత్తం ఐదుగురు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేయగా నలుగురు క్వాలిఫై అయ్యారు. కాగా ర్యాంక్ కార్డులు **https: //lawcet. tsche.ac.in%** వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా ఈనెల 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. మూడు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించారు.

| కోర్స్ | దరఖాస్తులు | హాజరైనవారు | క్వాలిఫై అయినవారు |
|---|---|---|---|
| మూడేండ్ల లాసెట్ | 36,079 | 27,993 | 20,510(73.27) |
| ఐదేండ్ల లాసెట్ | 10,197 | 8,412 | 5,478(65.12) |
| పీజీఎల్ సెట్ | 4,408 | 3,863 | 3270(84.65) |

# బుర్ర వెంకటేశం పేరిట ఫేక్ మెయిల్ ఐడీ

**- ఎవరూ స్పందించవద్దని విజ్ఞప్తి**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్ర విద్య, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం పేరిట ఫేక్ మెయిల్ ఐడీ క్రియేట్ చేసి వసూళ్లకు పాల్పడు తున్నారని అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. %౦తీఱఎబతీత్ముజవఅన్ఫ్‌వంష్టుఎఏస్త్రమ్గుఅశ్రీ.ఞశీఎ% పేరిట క్రియేట్ చేశారని, ఆ మెయిల్ ఐడీ నుంచి వచ్చే మెయిల్స్/వాట్సప్ మెసేజులకు ఎవరూ స్పందించవద్దని వారు పేర్కొన్నారు. దీనికి పాల్పడిన వారు ఎవరినైనా సంప్రదించడానికి ప్రయత్నిస్తే ఆ ఖాతాను బ్లాక్ చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఫేక్ మెయిల్ ఐడీని క్రియేట్ చేసిన వారిని గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రకటనలో కోరారు.

# పాఠ్యపుస్తకాల ముందుమాటలో సీఎంగా కేసీఆర్ పేరు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని డీఈవోలను విద్యాశాఖ ఆదేశించింది. తెలుగు పాఠ్యపుస్తకాల ముందుమాటలో విద్యాశాఖ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి, ముఖ్యమంత్రిగా మాజీ సీఎం కేసీఆర్ పేర్లను ముద్రించారు. ముందుమాటలో తప్పులు దొర్లటం వివాదాస్పదంగా మారడంతో పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని డీఈవోలను విద్యాశాఖ ఆదేశించింది.బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తెలుగు పుస్తకం ముందుమాటలో ముఖ్యమంత్రి సహా గతంలో పని చేసిన మంత్రి, విద్యాశాఖ అధికారుల పేర్లు ప్రచురించడం వివాదాస్పదం అయింది. ఈ నేపథ్యంలో తక్షణంలో తెలుగు పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని ఆదేశించిన విద్యాశాఖ, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పుస్తకాలు జాగ్రత్తగా ఉంచాలని డీఈవోలను ఆదేశించింది.

# కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యతలు

**విశాలభారతి, న్యూఢిల్లీ :** కేంద్ర మంత్రులుగా దిల్లీలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక పూజల మధ్య వారు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కేంద్రంలో హెూంశాఖ సహాయ మంత్రి, అనంతరం, పర్యాటకశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన కిషన్‌రెడ్డి, ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి రెండో సారి ఎంపీగా గెలుపొందారు.
మోదీ కేబినెట్‌లో మరోసారి కిషన్‌రెడ్డి అవకాశం దక్కించుకున్నారు. ఆయనకు బొగ్గు, గనులశాఖ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాధ్యతలు స్వీకరించారు.
అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశంలో విద్యుత్ లేకుండా ఏ పనీ కాదని కిషన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం నుంచి ఐటీ పరిశ్రమ వరకు ప్రజల జీవితాలు కరెంట్‌తో పెనవేసుకుని ఉన్నాయని ఆయన చెప్పారు. గతంలో విద్యుత్ సమస్యలు అనేకమని కిషన్‌రెడ్డి తెలిపారు. పంటలు ఎండిపోవడం, పరిశ్రమలు ఉత్పత్తి నిలిచిపోవడం వంటి అనేక సమస్యలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ హయాంలో కోతలు లేకుండా కరెంట్ అందిస్తున్నామని చెప్పారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కరెంట్ కోతలు లేకుండా ఉండాలంటే బొగ్గు ఉత్పత్తి పెంచాలని అన్నారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నామని, రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచనున్నట్లు చెప్పారు. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తానని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సైతం కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి ఎంపీగా విజయం సాధించిన ఆయనకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా మోదీ సర్కార్‌లో అవకాశం దక్కింది. ఈ మేరకు తన ఛాంబర్‌లో బండి సంజయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పన్నెండేళ్ల వయస్సులోనే రాజకీయాలపై ఆసక్తితో బండి సంజయ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్లో చేరారు. అక్కడ చురుకుగా పని చేసి అందరి మన్ననలు పొందారు. అలా క్రమంగా ఎంపీ స్థాయికి ఎదిగారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా సేవలు అందించారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. బండి సంజయ్ సేవలను గుర్తించిన పార్టీ ఆయనకు కేంద్ర సహాయ మంత్రిగా అవకాశం ఇచ్చింది.




# ఆ కెనాల్‌కు పేరు మారుస్తాం..

**మొదటిపేజీ తరువాయి :**




బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.9 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. కేవలం రూ.2654 కోట్లతో అయ్యే ప్రాజెక్టును రూ.20 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీనిచ్చారు. ఆగస్ట్ 15 నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్షా ఇరవై వేల ఎకరాలకు నీరందిస్తామని హామీనిచ్చారు.

# కాళేశ్వరం అవినీతి కేసులో హరీశ్ రావుకు నోటీసులు ?

**మొదటిపేజీ తరువాయి :**
నేతృత్వంలోని విచారణ కమిషన్‌కు బ్యారేజీ నిర్మాణ సంస్థలు తెలిపాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి బ్యారేజీలను అప్పగించామని వివరించాయి. ఈ అంశాలను నెలాఖరులోగా అఫిడవిట్ రూపంలో సమర్పించాలని నిర్మాణ సంస్థలను జస్టిస్ చంద్రఘోష్ ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

**మొదటిపేజీ తరువాయి :**



మైన్స్ దాడి జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడ్డానని.. శ్రీ వేంకటేశ్వరస్వామే తనను కాపాడారన్నారు. రాష్ట్రానికి, తెలుగుజాతికి తాను చేయాల్సింది గుర్తించి స్వామి ప్రాణభిక్ష పెట్టారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడమే తమ ధ్యేయమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్నారు. ఉదయం నిద్రలేస్తూనే నిండు మనసుతో ఒక్క నిమిషం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తుంటానని తెలిపారు. కుటుంబ వ్యవస్థ మనకు పెద్ద సంపదని.. ఎనర్జీని రీఛార్జ్ చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పంచుకునే భాగస్వాములు ఉంటారని చెప్పారు. తాను జైల్లో ఉన్నప్పుడు కుటుంబసభ్యులు అండగా నిలబడ్డారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

### శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు

“1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయినంత వరకు పాలన సచివాలయానికే పరిమితమై ఉండేది. ఆ తర్వాత ప్రక్షాళన చేశాం. సరికొత్త పాలన ప్రారంభించాం. వెంకన్న ఆశీస్సులతో ఆర్థిక సంస్కరణలు అమలు చేశాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. గత ఐదేళ్లు ప్రజలు భయపడిపోయారు. వారిపై అపారమైన గౌరవం ఉంది.. రుణపడి ఉన్నా. ఐదు కోట్ల మందికి ప్రతినిధిని. రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా ప్రతినిధులు క్షోభ అనుభవించారు. పరదాలు, చెట్లు కొట్టడంలాంటివి ఇకపై ఉండవు. నేరస్థులను సహించేది లేదు. తిరుమలలో గంజాయి, మద్యం విచ్చలవిడిగా లభ్యమయ్యేలా చేశారు. శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు.

### కక్ష సాధింపులు ఉండవు

ప్రజా పాలన ప్రారంభమైంది. ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలి. ప్రసాదాలు, తిరుమల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యం. అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలూ మమేకం కావాలి. నష్టపోయిన, ఇబ్బంది పడిన వర్గాలను ఆదుకోవాలి. రాజధాని అమరావతి, పోలవరం పడకేశాయి.. వాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తాను. కక్ష సాధింపులు ఉండవు. తితిదేను ప్రపంచంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. నా కుటుంబానికి నేనేమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజకీయాలపై ఆధారపడకూడదన్న ఉద్దేశంతో వారికి వ్యాపారం ఏర్పాటు చేశా. ఇంతకు ముందు కుటుంబానికి సమయం కేటాయించలేదు.. ఇప్పుడు కేటాయిస్తా” అని చంద్రబాబు అన్నారు.

# ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం చేసిన తీన్మార్ మల్లన్న, నవీన్‌కుమార్‌రెడ్డి

**మొదటిపేజీ తరువాయి :**
జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డా కాదు, కేసీఆర్ అడ్డానని తన గెలుపుతో నిరూపించారని మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ మంత్రులు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు తన విజయం అంకితమని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో తనను గెలిపించి, ఇది కేసీఆర్ అడ్డా అని పాలమూరు ప్రజలు మరోమారు నిరూపించారని వ్యాఖ్యానించారు. 420 హామీలు చెప్పి అమలు చేయని కాంగ్రెస్ పార్టీ తీరు చూసి తనను గెలిపించారని అన్నారు. నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో అక్కడి స్థానం ఖాళీ అయ్యింది. ఎన్నికల కమిషన్ ఉపఎన్నిక షెడ్యూల్ జారీచేసింది. ఈఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో అభ్యర్థి గెలుపునకు 1,55,095 ఓట్లు కావాలి. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో మొత్తంగా 3,10,189 ఓట్లు పోల్‌కాగా, 25,824 ఇన్‌వ్యాలిడ్ ఓట్లు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ్యునిగా ఎన్నిక కాగా, ఆయన రాజీనామాతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. ఈఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై, బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి ఘనవిజయం సాధించారు. మార్చి 28న పోలింగ్ జరగ్గా, 1439 ఓటర్లకుగానూ 1437 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కౌంటింగ్‌లో భాగంగా పోలైన ఓట్లను సరిచూసుకుని చెల్లుబాటు కాని ఓట్లను వేరుచేశారు. 21 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. చెల్లుబాటైన 1416 ఓట్ల ఆధారంగా 709 ఓట్లను కోటాగా గుర్తించారు. అనంతరం మొదటి ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. ఇందులో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి 709 కంటే అధికంగా 762 ఓట్లు సాధించి విజయాన్ని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డికి 653 ఓట్లు వచ్చాయి.

# రాష్ట్రవ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలంగాణలోని మహిళలకు రాష్ట్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గ్రామైక్య సంఘాలకు ఈ క్యాంటీన్ల నిర్వహణ అప్పగిస్తామన్నారు. కలెక్టరేట్లు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్యాంటీన్ల నిర్వహణపై మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు.

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.vishalabharathi.com
epaper: vishalabharathi.com
జనరల్ న్యూస్

శుక్రవారం
14,06,2024
హైదరాబాద్

# కేసీఆర్ ఇంటికి ఈడీ

- ఆయన మీద కేసు నమోదైంది
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గొర్రెల కుంభకోణం కేసు లో కొద్దిసేపటి క్రితమే మాజీ సీఎం కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు చేసిందంటూ రఘునందన్ కీలక వ్యాఖ్యలు



చేశారు. కేసీఆర్ కోసం కొద్దిసేపటి క్రితం కేసీఆర్ కోసం ఈడీ అధికారులు వచ్చారని.. ఈ విషయం ఇంకా బయటికి రాలేందంటూ చెప్పుకొచ్చారు. తనకు హైదరాబాద్ నుంచి ఫోన్ వచ్చిందంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. మెదక్‌లో జరిగిన విజయోత్సవ ర్యాలీ, సన్మాన సభలో ఎంపీ రఘునందన్ రావు ఈ మేరకు కామెంట్స్ చేశారు. జీవిత కాలం మెదక్ ప్రజలకు రుణపడి ఉంటానని, రఘునందన్ అంటే మాటల మనిషి కాదు చేతల మనిషి అంటూ చెప్పుకొచ్చారు. పైసలు, మందు ఓపెన్‌గా పంచినా మిగితా పార్టీల నేతలు ఓడిపోయారని ఎన్నికలను ప్రస్తావించారు. వెంకట్రామిరెడ్డి వెయ్యి కోట్లు పెడితే వాటిని లెక్కచేయకుండా గెలిచానని రఘునందన్ రావు తెలిపారు.




# నేడు ఐసెట్ రిజల్ట్స్

- మధ్యాహ్నం 3:30 గంటలకు ఉన్నత విద్యామండలిలో
- విడుదల చేయనున్న లింబాద్రి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ పరీక్ష ఫలితాలను శుక్రవారం రిలీజ్ చేయనున్నట్లు ఐసెట్ కన్వీనర్ నరసింమా చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు చైర్మన్ లింబాద్రి, కేయూ ఇన్ చార్జీ వీసీ వాకాటి కరుణ కలిసి రిలీజ్ చేస్తారని స్పష్టంచేశారు. ర్యాంకులతో పాటు మార్కులు కూడా వెల్లడించనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. టాప్ టెన్ ర్యాంకర్ల జాబితాను కూడా విడుదల చేస్తామని వెల్లడించారు. అభ్యర్థులు ఐసెట్ ఫలితాలను **%https://icet.tsche.ac.in%/** వెబ్ సైట్ లో చూడవచ్చని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఐసెట్ పరీక్షను ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించారు.

# డీఎస్సీలో ఎడిట్ ఆప్షన్

– అవకాశం కల్పించిన విద్యాశాఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** డీఎస్సీ దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ కు విద్యాశాఖ అవకాశం కల్పించింది. డీఎస్సీ అప్లికేషన్ తో పాటు టెట్ స్కోర్, ఇతర వివరాలను కూడా ఎడిట్ చేసుకునేందుకు చాన్స్ ఇచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. టెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. కాగా గురువారం ఎడిట్ ఆప్షన్ కు అవకాశం కల్పించారు. టెట్ లో అర్మత సాధించిన వారికి ఒకసారి డీఎస్సీకి ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. కాగా క్వాలిఫై కాని వారికి కూడా ఒకసారి టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. కాగా టెట్ మెమోలను **%https://schooledu.telangana.gov.in%** వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా సర్కారు బడుల్లో టీచర్లుగా పనిచేస్తున్న పలువురు టీచర్లు టెట్ పరీక్ష క్వాలిఫై అవ్వలేకపోయారు. తెలంగాణ వ్యాప్తంగా 33 వేలకు మందికిపైగా టీచర్లు టెట్ రాశారు. కాగా వీరిలో 18 వేల మంది అంటే 54 శాతం మంది క్వాలిఫై అయ్యారు. 15 వేల మంద అంటే 46 శాతం టీచర్లు అర్హత సాధించలేకపోవడం గమనార్హం.


# స్కూల్ అసిస్టెంట్ టు హెచ్ఎం

- 776 మందికి ప్రమోషన్
- మల్టీజోన్ 2 లోకల్ బాడీ పరిధిలో
- ఉత్తర్వులు జారీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మల్టీజోన్ 2లో లోకల్ బాడీ పరిధిలో ఉన్న స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ లభించింది. మొత్తం 776 మంది హెడ్ మాస్టర్లుగా పదోన్నతి పొందారు. ఈమేరకు పాఠశాల విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్వీస్ రూల్స్ ఆధారంగా ఇచ్చుకున్న వెబ్ కౌన్సెలింగ్ కు ఇచ్చుకున్న సీనియారిటీ ప్రకారం వారికి పదోన్నతులు కల్పించినట్లు స్పష్టంచేశారు. ప్రమోషన్ ఆర్డర్లు పొందిన వెంటనే తమకు కేటాయించిన స్కూళ్లలో జాయిన్ అవ్వాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా పాఠశాలలకు చెందిన హెచ్ఎం, ఎంఈవోలు ప్రమోషన్ పొందిన వారికి రిలీవ్ ఆర్డర్లు ఇవ్వాలని సూచించారు.

# ముగిసిన 'పీజీఈసెట్'

- మొత్తం 90.82 శాతం హాజరు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ విజయవంతంగా ముగిసినట్లు కన్వీనర్ అరుణకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రతి రోజు రెండు సెషన్లలో ఆన్ లైన్ పద్ధతిలో ఎగ్జామ్ నిర్వహించామన్నారు. హైదరాబాద్, వరంగల్‌లో నిర్వహించిన పరీక్షకు మొత్తం 90.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు కన్వీనర్ తెలిపారు. హైదరాబాద్ లో 18,300 మంది అభ్యర్థులకు 16,538 మంది పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. వరంగల్‌లో 4,412 మందికి 4088 మంది హాజరైనట్లు తెలిపారు

# చెరువుల పరిరక్షణకు సమన్వయంతో కృషి చేయాలి

– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్




**శేరిలింగంపల్లి, విశాలభారతి :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో విలువైన చెరువు స్థలాల పరిరక్షణకు అధికార యంత్రాంగం పటిష్టంగా వ్యవహరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తెలిపారు చెరువుల పర్యవేక్షణకు నియమించిన అధికారులు విధిగా తమ పరిధిలోని చెరువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు .గురువారం శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయంలో చెరువుల పరిరక్షణపై జిహెచ్ఎంసి, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని జెడ్ సి స్నేహ తో కలిసి గురువారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల పైన అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో ఎటువంటి ఆక్రమణలను సహించవద్దని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాటిని ఆక్రమించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, చెరువులని పూర్తిస్థాయిలో పరిరక్షించి ముందు తరాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. చెరువుల పరిరక్షణ కమిటీలతో ఎప్పటికప్పుడు జోనల్ అధికారులు సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి, ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువుల పరిరక్షణ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి

- ప్రపంచ రక్త దాతల దినోత్సవం
- ఎస్సై జన్ను ఆరోగ్యం

**సైదాపూర్, విశాల భారతి :** 2024 ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకోవడానికి ముఖ్య ఉద్దేశ్యం రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అని ప్రజలను ప్రోత్సహించలనీ సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. మీరు చేసే రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి జీవితాన్ని నిలబెడుతుందని.. ఒక వ్యక్తి సంవత్సరంలో ఎంత రక్తాన్ని దానం చేయవచ్చు దాని వల్ల లాభనష్టలేంటో తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 14న



ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ రోజు నోబెల్ బహుమతి గ్రహీత కార్ల్ ల్యాండ్‌స్టీనర్ పుట్టినరోజు. కార్ల్ ల్యాండ్‌స్టైనర్ %ూదీూ% బ్లడ్ గ్రూప్ సిస్టమ్‌ను కనుగొన్న శాస్త్రవేత్త. అతని ఆవిష్కరణకు ముందు ఈ రక్త మార్పిడి గ్రూప్ తెలియకుండా జరిగింది. రక్తదానం చేయడాన్ని గొప్ప దానం అంటారు. అందువల్ల రక్తదానం అన్ని చోట్లా ప్రోత్సహించబడుతుంది. ఈ ప్రత్యేక రోజున రక్త శిబిరాలు నిర్వహిస్తారు. మీరు కూడా రక్తదానం చేయాలనుకుంటే మీ వయస్సు 18 నుండి 65 సంవత్సరాల మధ్య ఉండాలి. బరువు కనీసం 46 కిలోలు ఉండాలి. హిమోగ్లోబిన్ కనీసం 12.5 గ్రాములు ఉండాలి. ఒక వ్యక్తి రక్తదానం చేయాలనుకుంటే దానికి ముందు కొన్ని పరీక్షలు చేస్తారు. టెస్ట్ రిపోర్ట్‌ల ప్రకారం ఆ వ్యక్తి రక్తదానం చేయవచ్చా లేదా అనేది నిర్ణయించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం వారధిగా ఉంటా : బండి రమేష్



**విశాలభారతి, కూకట్ పల్లి :** ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఎటు ప్రజలకు వారధిగా ఉంటాని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడు వచ్చినా వారికి నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు అసోసియేషన్ సభ్యులతో కలిసి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను ఆమె కార్యాలయంలో కలిశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైనేజిలు పొంగిపొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్, దానిపైన స్లాబ్ వేయడం, నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై బండి రమేష్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారం లో స్థానిక సంక్షేమ సంఘాలు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని సూచించారు. వీటితోపాటు నియోజవర్గంలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు చెత్త తరలింపు పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో, అధిక నిధులు అవసరమైన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు, మరియు డివిజన్ అధ్యక్షులు, మరియు సీనియర్ నాయకులు, మరియు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫొటోలతో సహా సమస్యకు సంబంధించిన సమాచారాన్ని ...
ఈ క్రింది వాట్సాప్ నంబర్ కు షేర్ చేయగలరు...
9912162531



# హెచ్ఎంకు సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి :** మట్టిలో మాణిక్యాలు మన విద్యా కుసుమాలు. లక్ష్య సాధనకు లక్షల రూపాయల ఫీజులు కట్టికార్పొరేట్ స్కూళ్లకే వెళ్లక్కర్లేదు. సర్కారు బడిలో చదవి కూడా సత్తా చాటగలమని నిరూపించిన ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఆరుగురు పదో తరగతి విద్యార్థులు పది జీపీఏ సాధించడాన్ని ప్రశంసిస్తూవిద్యార్థిని, విద్యార్థులకు ఈ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి సహకరించిన హెచ్ఎం యం నరేందర్ ను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఈ పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకువిద్యార్థుల భవిత ఉజ్వలంగా ఉండాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని నిరంతరం శ్రమిస్తునందుకు వారికి ధన్యవాదులు తేపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల అధ్యక్షులు ముఖ్యర విజయ, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

▶▶ రైస్ మిల్లర్లను హెచ్చరించిన ఆర్డీవో ఎమ్మార్వో



**కల్వకుర్తి, విశాలభారతి :** రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకుంటే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, తాసిల్దార్ ఇబ్రహీమ్ హెచ్చరించారు. గురువారం వారు పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులలో కష్టం మిల్లింగ్ రైస్ (సీ. ఎం. ఆర్) ధాన్యం ఎంత అలాట్ అయింది.. అందులో ఎంత బియ్యం ప్రభుత్వానికి అప్పగించారు అని అడిగి తెలుసుకున్నారు.. మిగతా బ్యాలెన్స్ బియ్యం కూడా వెంటనే అప్పగించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మిల్లులను నడపాలని, నిబంధలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పాఠ్య పుస్తకాలు పంపిణీ



**ఆర్మూర్, విశాల భారతి:** డొంకేశ్వర్ మండలం తొండకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను, దుస్తులను, గ్రామ ఎంపీటీసీ మద్దుల రాణిమురళీ చేతుల మీద విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం



**ఆర్మూర్,విశాల భారతి :** ఆలూర్ మండల నందు గల తెలంగాణ మైనారిటీ ఆర్మూర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు ముస్లిమ్, క్రిస్టియన్, సిక్కు మైనారిటీ సీట్లు అలాగే ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్ లో ఎంపీసీ, బైపీసి గ్రూప్ లో ముస్లిం, క్రిస్టియన్,సిక్కు మైనారిటీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు. మరిన్ని వివరాలకు 8985783112, 8106424751, 9014503903 సంప్రదించాలని కోరారు.

# సివిల్ సర్వీస్ అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

**వనపర్తి విశాల భారతి:** సివిల్ సర్వీస్ పరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ కోసం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు రాజేంద్రనగర్ లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ లో రెసిడెన్షియల్ పద్ధతిలోని ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వి. నరసింహారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా సెలక్షన్ చేస్తారన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం మూడు లక్షలు మించకూడదన్నారు. 13/06/24 నుంచి 30/06/24 వరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 6281766534 ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

# సీఎం రేవంత్ ని కలిసిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి

▶▶ పాలకుర్తి అభివృద్ధి కోసం సీఎంకు వినతి

▶▶ సాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి



**పాలకుర్తి, విశాల భారతి:** సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షిలను గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి గురించి వారు సీఎంతో చర్చించారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎంను కోరామన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేయడానికి సహకారం అందించాలని కోరగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. 15 ఏళ్లు పాలకుర్తి ఎమ్మెల్యేగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న పాలకుర్తికి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలు తీసుకు రాలేకపోయారని అన్నారు. పాలకుర్తికి ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలను మంజూరు చేయాలని సీఎం కోరామని తెలిపారు.

# అర్హులైన వారు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోండి

▶▶ విద్యుత్ ఎఈ శ్రీనివాస్




**కల్వకుర్తి విశాల భారతి :** గృహజ్యోతి పథకానికి అర్హత ఉన్నవారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి ఎఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో గృహ జ్యోతి పథకానికి సంబంధించి అనేకమంది లబ్ధిదారులకు జీరో బిల్లులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. కొంతమందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికీ వారికి జీరో బిల్లులు రాలేదని, అలాంటివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మునిసిపాలిటీకి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ ఏరియా కు చెందిన ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లుతో పాటు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కల్వకుర్తి మండలంలో గృహ జ్యోతి పథకాన్ని అమలు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గృహజ్యోతి పథకం నిరుపేదలకు గొప్ప వరం

▶▶ కుడుముల చంద్రకాంత్ రెడ్డి



**కల్వకుర్తి, విశాలభారతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని అరులైన ప్రతి ఒక్కరు గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ లో గురువారం మార్నింగ్ వాక్ కార్యక్రమం చేసి గృహ జ్యోతి పథకం లబ్ధిదారులను, చిన్న చిన్న పొరపాట్ల వల్ల పథకం అందని వారికి ఆయన తగు సూచనలు చేశారు. ప్రజా పాలనలో పెట్టిన దరఖాస్తులలో ఇంటి కరెంట్ కనెక్షన్ ఐడి నెంబర్ సరిగా వేయకపోవడంతో అర్హత కలిగిన వారికి కూడా కరెంటు బిల్లు వచ్చాయని, అలాంటివారు తిరిగి పురపాలక సంఘం కార్యాలయంలో 2 రోజుల తర్వాత ఏర్పాటు చేసే ప్రజాపాలన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గృహజ్యోతి పథకంపై ప్రజలందరూ జీరో కరెంట్ బిల్లు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు నరేష్, మల్లె పెల్లి రవికిరణ్, ఈదమేని రవియాదవ్, గొబ్బూరి నాగరాజు, యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**దర్పల్లి విశాల భారతి :** దర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవాళ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎము కలు, గొంతు, చెవి, ముక్కు రోగుల ను పరీక్షించడానికి నిజామాబాద్ నుండి ప్రత్యేక డాక్టర్లు వస్తున్న సందర్భంగా గ్రామ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని సి. హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుశాంత్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు ఘనంగా సన్మానం



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. భీమ్‌గల్ పట్టణ, మండల పరిధిలోని దాదాపు 20 మంది విద్యార్థులకు జ్ఞాపికలను బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.విజయ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం భీమ్ ట్రస్ట్ స్థాపికులు పర్స లింబాద్రి తనవంతు సహాయంగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన అధ్యక్షుడు గడల ప్రసాద్,రవిందర్, సీనియర్ నాయకులు కాంతయ్య,అనంత రావు,జె.జె నర్సయ్య,రవి,దేవి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# 186 కేజీల గంజాయి పట్టివేత



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:** విశ్వసనీయ సమాచారం మేరకు ఈ రోజు కొత్తగూడెం 1 టౌన్ ఎస్సై విజయ తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని తనిఖీ లో అండర్ బ్రిడ్జ్ వద్ద సుమారుగా మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు స్విఫ్ట్ డిజైర్ టి ఎస్ 17 జే 4458 అను నంబరు గల కారులో అనుమానాస్పదంగా కనిపించగా ఆ కారును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. పూర్తిగా కారును సోడా చేయగా మొత్తం 93 ప్యాకెట్లలో 186 కేజీల బరువు గల 75 లక్షల విలువ గల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని వారిని పట్టుకోవడం జరిగింది.జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి 1టౌన్ పోలీసులు గంజాయిని పట్టుకోవడం జరిగిందని 1 టౌన్ సిఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు. 1).పెనుగొండ నరసింహులు, తండ్రి పేరు రాజయ్య ,20 సంవత్సరాలు , డ్రైవర్,ఎల్లంపేట్, మాచారెడ్డి మండల్, కామారెడ్డి జిల్లా. 2).కుంచం లక్ష్మణ్ , తండ్రి పేరు శంకర్, 24 సంవత్సరాలు వృత్తి: వ్యవసాయం,ఎల్లంపేట్,మాచారెడ్డి మండల్, కామారెడ్డి జిల్లా. 3).భూక్యా లక్ష్మణ్, 20 సం. నంది తండా,మాచారెడ్డి మండల్,కామారెడ్డి జిల్లా పట్టుబడిన ఈ ముగ్గురు నిందితులు ఒరిస్సా రాష్ట్రం, మల్కాన్ గిరి అటవీ ప్రాంతంలో కొనుగోలు చేసి మహారాష్ట్ర,షోలాపూర్ నందు విక్రయించుటకు నిషేధిత గంజాయిని తీసుకెళ్తుండగా పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ



**ధర్పల్లి విశాల భారతి :** ధర్పల్లి మండల కేంద్రంలో గల గోవింద్ పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్ గోవర్ధన్, కార్యదర్శి సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట గంగాధర్ తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచిత ంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

▶▶ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి



**మహబూబాబాద్, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ విభజన ఉమ్మడి హక్కు చట్టం 2014 ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా అక్రమంగా వామపక్ష నేతలు, కార్యకర్తలపై లాఠీచార్జ్ చేసి, అక్రమ కేసులు గత ప్రభుత్వం పెట్టిన నేపథ్యంలో గురువారం వామపక్ష పార్టీల నేతలు కార్యకర్తలు మహబూబాద్ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బి విజయ సారది, ఆకుల రాజులు మాట్లాడుతూ.. 2014లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో భారాస ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తకుండా విభజన చట్టంలో హామీని నెరవేర్చలేదన్నారు. బిజెపిపై బీఆర్ఎస్ కెసిఆర్ పై మోడీ మీరంటే మీరు చేయాలని పదేళ్ల కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం పట్టించుకోలేదన్నారు. బిజెపి ఎంపీలు కనీసం పార్లమెంట్ లో బయ్యారం ఉక్కు పై మాట్లాడలేదని అన్నారు. ఆందోళన నిర్వహించిన వామపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. వెంటనే వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంతో మాట్లాడి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేందుకు కృషి చేయాలని అన్నారు. హాజరైన వారిలో వామపక్ష నేతలు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పెరుగు కుమార్,రేష పల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, సామ పాపయ్య, వరి పెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, పోగుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్, మేక వీరన్న,తండ మాధవి, కనకం పద్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడి అంటేనే ప్రజల బడి





▶▶ ప్రభుత్వ బడులని మరింత అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే

▶▶ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

**చిట్యాల, విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కూకుట్ల నరసింహ అధ్యక్షతన జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి నాయకులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేస్తామని అందుకు ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని తెలిపారు. ఒక ఊరిలో గుడిలేకపోతే చందాలు వేసుకుంటాం కానీ మనం చదువుకున్న పాఠశాలని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ బడి అంటేనే ప్రజల బడి అని ప్రజల బడిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నాయకులు పూర్వ విద్యార్థులు తమ వంతుగా కృషిచేసి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతానిక కృషి చేయాలని తెలిపారు.ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నేడు ఉన్నత విద్యావంతులుగా ఎదిగారని తెలిపారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎమ్మార్వో కృష్ణ,సీఐ కైగూరి నాగరాజు, ఎంపిడిఓ జయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్,స్థానిక కౌన్సిలర్ లింగస్వామి,జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం స్లీవమ్మ,జి మాధవి, వై. రాధిక,పి. కవిత వి రవీందర్, ఎన్ సైదులు,జి శైలజ, పి వనజ, వనజ,తెలంగాణ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ సభ్యులు బిక్షపతి, భవిత ఉపాధ్యాయులు బోయ శ్రీనివాస్, ఆవుల గీత స్థానిక కౌన్సిలర్ లింగస్వామి పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంపై కళాజాత బృందం ప్రదర్శన



**ధర్పల్లి విశాల భారతి:** జిల్లా పరిపాలన అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా పౌర సమాచార శాఖ ఆదేశాల మేరకు గురువారం ధర్పల్లి మండల కేంద్రంలో, వివిధ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం వారిచే పర్యావరణం, పరిశుభ్రత, బడిబాట కార్యక్రమాలపై ప్రజలకు పాటల రూపంలో అవగాహన కల్పించారు. వచ్చేది వర్షాకాలం కావున ప్రజలంతా తమ చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని లేదంటే తద్వారా దోమలు వ్యాపించి మలేరియా,డెంగ్యూ వంటి రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు క్రాంతి కుమార్, నర్సయ్య, మహిళా కళాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా అమ్మితే కఠిన చర్యలు తప్పవు

▶▶ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య



**పాలకుర్తి, విశాలభారతి:** కిరాణా షాపులు, పాన్ షాప్ లలో నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య తెలిపారు. గురువారం పాలకుర్తి సీఐ మహేందర్, ఎస్సై ప్రసన్నకుమార్ తో కలిసి మండల కేంద్రంలోని పలు కిరాణా షాపుల్లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ.. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం తనిఖీ నిర్వహించామని అన్నారు. గుట్కాలు, తంబాకు వంటి పొగాకు పదార్థాలను తిని ప్రజలు తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అక్రమంగా నిషేధిత గుట్కాలు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.


## అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ పోటీల నిర్వహణ



**సూర్యాపేట, విశాలభారతి:** విద్యుత్ శాఖ ఉద్యోగులలో క్రీడా పోటీల నిర్వహణ వలన వారిలో మానసిక ఉత్సాహం కలుగుతుందని, ఇతర జిల్లాల ఉద్యోగులతో కలిసి ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల మధ్య ఐకమత్యం, స్నేహభావం పెరుగుతాయని విద్యుత్ శాఖ సూర్యాపేట సూపరింటెండెంట్ సిహెచ్ పాల్ రాజ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న టిజి ట్రాన్స్ కో మరియు డిస్కమ్ ఉద్యోగుల అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ టోర్నమెంట్ 2024-25 వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూన్ 13,14 తేదీలలో నిర్వహించే ఈ క్రీడా పోటీలలో కబడ్డీ 11సర్కిల్స్ మరియు చెస్ పోటీలలో 16 టీమ్ లు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డిఇ ట్రాన్స్ కో డానియల్ , ఎ. శ్రీనివాస్ డి ఇ ఆపరేషన్ సూర్యాపేట, వెంకట కిష్టయ్య డిఇ హుజూర్ నగర్, రాజశేఖర్ డి, భీమా నాయక్ డిఇ, స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీనివాస్ మరియు ఎఇ టౌన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని ఫంక్షన్ హాల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఫంక్షన్ హాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా సుర్కంటి మహేందర్ రెడ్డి, అధ్యక్షునిగా దాచేపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా రిక్కల బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎలమోని ఆగయ్య, సప్పిడి సంజీవరెడ్డి, కార్యదర్శిగా తాళ్లపల్లి సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా పాలడుగు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు మరి పాక సైదులు గౌడ్, వినుకొండ సత్యనారాయణ, చేకూరి సత్యనారాయణ, దిక్కల మహేందర్ రెడ్డి, పొడుగు బిక్షపతి, పాలకూర్ల గిరి,గుంటూరు సుబ్రహ్మణ్యం, సాయికిరణ్, శ్రీశైలం పాల్గొన్నారు.



## కూరగాయల మార్కెట్ నూతన కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నూతన కమిటని ఎన్నుకోవడం జరిగింది. మార్కెట్ కమిటీ అధ్యక్షని గా దేప రాజు ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్ పాషా ఉపాధ్యక్షుడిగా పిల్లలమర్రి జగదీష్, బొబ్బిళ్ళ కాళేశ్వర్ కార్యదర్శిగా యాట రాజు కోశాధికారిగా అబ్దుల్ రషీద్, సాంస్కృతిక కార్యదర్శి పాశం వెంకటేష్, ప్రచార కార్యదర్శి కొడాలి దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా పిల్లల మరి యాదగిరి, నిమ్మల మల్లేష్, గుండ్ల శంకరయ్య, పల్చం రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటి సలహాదారులు మరియు నాయకులు బొబ్బిళ్ళ. రాజేందర్, పిల్లలమర్రి చంద్ర మౌళి, లోకబోయిన మల్లేష్, సుంచు. వెంకటేష్, పిల్లల మర్రి దామోదర్,పాశం సత్తమ్మ, మల్లేపల్లి అంజమ్మ పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



**మహబూబాబాద్, విశాలభారతి:** ఈ నెల 17న బక్రీదు పండుగ సందర్భంగా మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో చట్టానికి లోబడి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మతపెద్దలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్యం అలాగే అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, వేస్ట్ ను దూరంగా జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని, పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ల పరిధిలోని ఈద్గాల వద్ద శానిటైజేశన్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి వాటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్,మరిపెడ మునిసిపల్ కమిషనర్లు, రవీందర్, శాంతి కుమార్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నా రు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

▶▶ సాయిబాబా ఆలయ ట్రస్ట్ కమిటీ నూతన చైర్మన్ కర్నాటి రవి కుమార్



**సూర్యాపేట, విశాలభారతి:** సాయిబాబా ఆలయ ట్రస్ట్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని సాయిబాబా ఆలయం కమిటీ చైర్మన్ కర్నాటి రవి కుమార్ అన్నారు. గురువారం ఆలయంలో జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం జరిగే అన్నదానం కార్యక్రమం దాతల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామని అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు, దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శిగ మన్నెం సదాశివ రెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, సభ్యులు బెలిదె శ్రీనివాసులు, గజ్జల రవీందర్, పటేల్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫైర్ తో ఆరోగ్యం

▶▶ నూతనంగా ప్రారంభమైన సిద్ధి వినాయక ఆక్వా టెక్నాలజీస్



**సూర్యాపేట, విశాలభారతి:** వాటర్ ప్యూరిఫైర్ తో ఇంట్లోనే నాణ్యమైన స్వచ్ఛమైన మంచినీటిని తయారు చేసుకొని ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండవచ్చని సిద్ధి వినాయక ఆక్వా టెక్నాలజీస్ నిర్వాహకులు మహేష్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ సమీపంలో నూతనంగా సిద్ధి వినాయక ఆక్వా టెక్నాలజీస్ ప్రారంభించి మాట్లాడారు. వాటర్ ప్యూరిఫైయర్ను ఇంట్లో అమర్చుకుంటే స్వచ్ఛమైన మంచినీటికి బయటకు వెళ్లే పని ఉండదన్నారు. అలాగే ఆరోగ్యానికి కావలసిన పోషకాలను సమపాళ్లలో అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మావద్ద ఆక్వా, ప్యూరోసిస్, హెడ్జెన్స్ కంపెనీలకు చెందిన ప్యూరిఫైయర్ వాటర్ ఫిల్టర్లు అందుబాటులో ఉన్నాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే వాటర్ ప్యూరిఫైయర్ కు సంబంధించిన అన్ని రకాల స్పేర్ పార్ట్స్ లభించడంతోపాటు రిపేర్లు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, గోపీచంద్, రాకేష్ తో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు

▶▶ జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి, ఉద్యోగి అయిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి అధికారులతో వెబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ ప్రభుత్వ శాఖకు చెందినవారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎవరికీ ఎటువంటి మినహాయింపులు లేవన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఔట్సోర్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. సక్రమంగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తామని విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక ఔట్సోర్సు ఉద్యోగి విధులకు హాజరు కావడంలేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఏ అధికారిని ఉపేక్షించేది లేదని, ఇకనుండి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్ని శాఖల సిబ్బంది




అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.



## ప్రభుత్వ విద్య కన్నతల్లి లాంటిది

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో ఎలమంచి తండా గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్లు 1,2 లలో గ్రామపంచాయతీ నందు బడిబాట కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా ప్రగతిని అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన, విహారయాత్రలు, ప్రజ్ఞాపాటవ పోటీలకు ఒత్తిడి లేని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి, మీ పిల్లల విద్యా అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తోడ్పడగలరని, ప్రభుత్వ పాఠశాలలో విద్యా గొప్పతనం మరియు విద్యార్థుల కు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, విద్యార్థులకు డిజి తరగతుల ద్వారా విద్యాబోధన జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి తండ 1,2 అంగన్వాడి టీచర్లు భద్రమ్మ, సరిత, అంగన్వాడి హెల్పర్లు శారద, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషను పొందిన గుగులోతు మోతిలాల్

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం



**కోదాడ, విశాల భారతి:** మల్టీ జోన్ 2 ఎస్ ఎటు జిహెచ్ఎం ప్రమోషన్ ఆర్డర్ విడుదలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుడుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురంలో విధులు నిర్వహిస్తున్న గుగులోతు మోతిలాల్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషను పొంది కోదాడ మండలం ఎర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం జడ్పీహెచ్ఎస్ ఎర్రవరం లో ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ప్రమోషన్ పై వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నడిగూడేం మండల శాఖ అధ్యక్షుడు మోతిలాల్ కు కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయ మిత్రులు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, రిటైర్డ్ టీచర్ కృష్ణయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా, మండల శాఖా తరపున సభ్యులు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుగులోతు మోతిలాల్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## అసలైన అర్హులకే డబుల్ బెడ్రూం ఇండ్లు అందించాలి



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యా లయంలో తహశీల్దార్ హుస్సేన్ ను దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాలలో గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారని, బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత వల్ల ఇంకా పూర్తి అయినవి,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లు మిగిలి ఉన్నాయని, గ్రామస్తులైన అర్హులు,అనర్హులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, వెంటనే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంచారని,కానీ ఇంకా కొన్ని డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయని,వాటిని కూడా గ్రామసభ నిర్వ హించి అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందించాలని కోరారు.వారి వెంట దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పల య్య,సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి,దావరా అనిల్ కుమార్, తోటకూరి పాండు కృష్ణ,గుగులోతు రాజేందర్,పులిగిల్ల వెంకన్న,మహేష్ తదితరులున్నారు.

## పాఠశాల ఉపాధ్యాయుల బదిలీ



**అనంతగిరి, విశాలభారతి:** తెలంగా రాష్ట్రంలోని మల్చాజీన్-2 లో జరుగు తున్న ప్రమోషన్లు బదిలోల ప్రక్రియ భాగంగా గురువారం నాడు సూర్యా పేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా ప్రమోషన్ పై వచ్చిన శ్రీ సి.హె చ్.వి.ఆర్.కె. పురుషోత్తమరావు కు పాఠశాల సిబ్బంది సదర్వంగా స్వాగ తం పలికి అహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాచ్యాములు , ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిలో, విద్యార్థులు పురుషోత్తమరావునీ అభినందించారు. గతంలో ఉన్న సిబ్బంది సహకారంతో గ్రామస్తుల అందరి పూర్తి సహకారాన్ని తీసుకొని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తారని ఆశిం చా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, పాఠశాల సిబ్బంది లు పాల్గొన్నారు.

# రైతుల కోసం రుణ ప్రణాళిక లక్ష్యం చేరుకోవాలి





**వనపర్తి విశాల భారతి :** జిల్లా అభివృద్ధికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించినది. గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62 కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకర్లు ఈ రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్నాయనీ, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

### ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి:

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు.

### తూడి మేఘా రెడ్డి

శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని బ్యాంకర్లను సూచించారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి. ఐ నుండి ఎల్.డి. ఓ పల్లవి, నాబార్డ్ ఏ.జి.యం. మనోహర్ రెడ్డి, కే.వి.కే. సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యునియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి. ఐ ఎ.జి.యం , అన్ని బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి






- రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి
- నేలపై కూర్చొని ఎంపీటీసీల నిరసన..
- చివరి సర్వసభ్య సమావేశంలోను సభ్యుల ఆవేదన..

**చిగురుమామిడి, విశాల భారతి :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని, మండల అభివృద్ధి కోసం తన శక్తికి మించి కృషి చేశానని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వాడి వేడిగా జరిగింది. ఈ సందర్భంగా ఇందుర్తి గ్రామ ఎంపిటిసి సభ్యురాలు అందే స్వప్న సుందరగిరి నుండి ఇందుర్తి వరకు జరిగే డబుల్ రోడ్డు నిర్మాణం పనుల్లో సంబంధిత కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో ప్రయాణికులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందుల అవుతున్నాయని సభలో మండిపడ్డారు. రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నెలలు గడుస్తున్న రోడ్డుపై కంకర పోసి నిర్మాణం పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురవుతున్నారని ఎంపీటీసీ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎవరు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఎంపిటిసి సభ్యులు అంతా కలిసి సమావేశంలోనే కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. చిన్న ముల్కనూర్ లో ఉన్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని ఎంపీటీసీ సభ్యురాలు పెసరి జమున రాజేశం ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముదిమాణిక్యం ఎంపిటిసి రవీందర్ రెడ్డి బగ్గుమన్నారు. సంవత్సరాల కాలంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని, అధికారుల్లో చలనం లేదని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. జులై 3న ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ముగిస్తుండడంతో సభ్యులు ఆవేదనతో కూడిన పలు సమస్యలను సభలో అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్, ఎంపీడీవో మధుసూదన్,ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ విలీనంకు కృషి చేస్తా





- ఎమ్మెల్యే శ్రీగణేష్
- వేజీటేబుల్ మార్కెట్ లో తాగు నీరు
- డ్రైనేజీ సమస్య త్వరలోనే పరిష్కారం

**విశాలాభారతి,కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 6 పరిధిలోని బోయిన్పల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెజిటేబుల్ మార్కెట్ యార్డ్ నందు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపఎన్నికల్లో శ్రీ గణేష్ ఘన విజయం సాధించిన సందర్భంగా శ్రీగణేష్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శాసనసభ్యులు శ్రీ గణేష్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా మార్కెట్ యార్డ్ లోని డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య, టాయిలెట్ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరిస్తారని, జిహెచ్ఎంసిలో మెర్జ్ అయితే అన్ని విధాలుగా కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని జిహెచ్ఎంసిలో మెర్జ్ అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు వ్యాపారస్తులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,చంద్రారెడ్డి మరియు కమిషన్ ఏజెంట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బలవంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, సాంసన్, రైమండ్, నరేష్, డెంజిల్, సంతోష్ యాదవ్,బిక్షపతి,విష్ణు, రేపల్లె వెంకటేష్,శరత్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.vishalabharathi.com
epaper: vishalabharathi.com
జనరల్ న్యూస్

శుక్రవారం
14.06.2024
హైదరాబాద్

# విషవాయువులు వెదజల్లే విద్య హెర్బ్స్ కారం మిల్లు మాకొద్దు

● మూకుమ్మడిగా కదిలిన మరిపెడ గ్రామస్తులు



**మరిపెడ, విశాలభారతి :** మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా విషవాయువులు వెదజల్లుతూ.. ప్రజలలో వివిధ రుగ్మతలకు కారణమవుతున్న విద్య హెర్బ్స్ ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని మరిపెడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని డా బీమ్ రావు అంబేద్కర్ విగ్రహం వద్ద తొలుత సమావేశమై మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామికి మున్సిపల్ కార్యాలయంలో విద్య హెర్బ్స్ మూలాన గ్రామంలో జరుగుతున్న అనర్థాలు, ప్రజల అరోగ్య దుస్థితిపై వివరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరము జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ కు విద్య హెర్బ్స్ మూలాన మరిపెడ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం కలుగుతుందని వివారించారు. ఇప్పటికే కారం మిల్లు వ్యర్థాలతో గ్రామం శివారులోని నల్లచెరువు కలుషితమై,చేపల ఉత్పత్తి పూర్తిగా దెబ్బ తిందన్నారు. నీళ్ళు కలుషిత మై మూగ జీవాలు నీళ్ళు తాగటం లేదన్నారు. కార్యక్రమంలో గంట్ల గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, వేర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కుడితి నరసింహారెడ్డి, పర్వతం చంద్రశేఖర్, ఉడుగుల రాజు, వంగవీటి భరత్, ఉప్పల సతీష్ గంధం భద్రయ్య, బాషిపంగు శివ, వెన్నె భరత్, బాలనాగు శివ శంకర్, అజయ్ చారి పాల్గొన్నారు.

# కొత్తగా ఇచ్చిన ఇసుక అనుమతులను రద్దు చేయాలి

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని వాగు పరీవాహక గ్రామాల్లోని గత ప్రభుత్వంలోనే బలమయిన ప్రతిపక్షం లేకపోవడం, పోలీసు,రెవిన్యూ అధికారుల సహకారంతో వేల ట్రిప్పుల ఇసుకను బయట ప్రాంతాలకు తరలించారని ఓయూ జెఏసి నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి మండి పడ్డాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులే ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించినట్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కొత్తగా ఇసుకను తోడుతున్నట్టుగా మాట్లాడుతున్నారని,ఈ సంవత్సరం మే నెలలో కొత్తగా వచ్చిన అనుమతులతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నప్పటికీ గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల ఆధారంగానే ఇసుక తవ్వకాలు జరుగున్నాయని,కాంగ్రెస్ మండల నాయకత్వం మాట్లాడడం దురదృష్టకరమని,ఈ వాదన ప్రజలను తప్పుదోవపట్టించేలా, కాంట్రాక్టరుకు వత్తాసు పలికినట్టుగానే ఉందని,మండల నాయకత్వం వెంటనే ఎమ్మెల్యేని సంప్రదించి కొత్త అనుమతులను రద్దు చేయించకపోతే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని,ఇప్పటివరకు దేవరుప్పుల మండలంలో జరుగుతున్న పరిణామాలు,వాస్తవ పరిస్థితులు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి,ఇంచార్జి ఝాన్సీరెడ్డిలకు తెలియకపోవడం వలనే ఈ ఇసుక వివాదం ఇంత తీవ్రమైందని,వారు ఇరువురు ఇప్పటికయినా దేవరుప్పులలో నెలకొన్న పరిస్థితి పైన సమీక్ష నిర్వహించి అన్నారు.



# విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేయకండి

▶▶ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి

▶▶ మన ఊరు – మన బడిని కొనసాగించాలని విజ్ఞప్తి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** తెలంగాణలో విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేయ కుండా కాంగ్రెస్ పాలకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ , బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకట రమణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన గురువా రం విలేఖరులతో మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యావ్యవస్థ గాడిలో పడదని , సీఎం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. విద్యాశాఖను తనవద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిపై శ్రద్ధపెట్టే తీరిక లేకపోవడంవల్ల అనేక తప్పులు దొర్లుతున్నాయని అన్నారు. నిరంతర పర్యవేక్షణ లేకపోవడంవల్ల జవాబుదారీతనం లోపించి తప్పులు జరుగుతున్నాయని చెప్పారు. చనిపోయిన టీచర్లకు మూల్యాంకనం డ్యూటీలు వేయడం , వారు విధులకు హాజరు కాలేదని షోకాజ్ నోటీసులు జారీచేయడం తదితర చర్యలతో విద్యావ్యవస్థ ప్రతిష్ఠ దిగజారిందని ఆవేదన వ్యక్తంచేశారు. అమ్మ ఆదర్శ కమిటీలలో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర లేకుండా చేయడం కూడా సరైంది కాదని అన్నారు. ఇప్పటికే విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత అంశంలో మినహాయింపు ఇవ్వడం సబబుగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 5698 పోస్టులతో డీఎస్సి నోటిఫికేషన్ ఇస్తే 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ పాలకులు దానిని కేవలం 11వేలకే పరిమితంచేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు. కళాశాలల విద్యార్థులు ఫీజు రీయంబర్సుమెంట్లు , స్కాలర్ షిప్పులు ఆగిపోయి అవస్థలు పడుతున్నారని చెప్పారు. విద్యార్థులు స్కాలర్ షిప్పుల పోరాటానికి సిద్ధమవుతున్నారని , వెంటనే 7650 కోట్ల నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన " మన ఊరు – మన బడి " కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారడమేకాక మౌళిక వసతులు సమకూరుతున్నాయని చెప్పారు. భేషజాలకు పోకుండా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. విద్యావ్యవస్థను నిర్లక్ష్యంచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.



# అంగరంగ వైభవంగా బోగ్ బండారో కార్యక్రమం

**కురవి,విశాలభారతి :** బంచరాయితండ గ్రామ పంచాయతీలో శ్రీ బుడియా బాపు మహాపూజ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి వేలది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ స్వామి, సేవలాల్ మహారాజ్, మేరమ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పాడి పంటలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా బానోత్ సీతారాం సాదు మాట్లాడుతూ.. శ్రీ బుడియా బాపు అంటే మా బంజారాలకు ఆరాధ్య దేవుడు ఆ రోజుల్లో గుడియా బాపు చిన్న వయసులో నలగొండ డిస్టిక్ తిరుమలగిరి రంగుల అనే ఊరిలో జన్మించారు. బుడియా బాపు అసలు పేరు సేవియా సాద్ బుడియా బాపు ఆ స్వామి చిన్నపుడు గోవులు కాస్తుండగా తిరుమల తిరుపతి బాలాజీ ఒక స్వామి రూపంలో బుడియా బాపు తో పాచికలు ఆడ్యారు. ఈ కార్యక్రమంలో సాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంగోత్ రాజు సాద్, బిచ్చ సాద్, వస్యా సాద్, బాలోజి సాద్, చిన్న, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా పదవి చేపట్టిన సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు ప్రబారి లక్ష్మి నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి. అంజి రెడ్డిలతో కలిసి గోదావరి అంజిరెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని మంత్రి కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి



**తొర్రూరు, విశాలభారతి :** కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. విద్యా శాఖ అధికారుల అలసత్వం వల్ల యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థు లకు చదువులు అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ పై పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో యాజమాన్యాలు ఫీజులు తమ ఇష్టారాజ్యాంగ పెంచుతున్నాయి. ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కు చట్టం తెస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్ మొదలు టై, బెల్టుల వరకు యాజమాన్యాలు నిర్ణయించిన ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందే వస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులను పెంచాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసిన దాతలు లేవు. ప్రతి పాఠశాలలో విశాలమైన ఆట స్థలం ఉండాలి. కానీ ఎక్కడా నిబంధనలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విద్యార్థులకు చదు వులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు లేవు అని అన్నారు.

# నిబంధనలను ఉల్లంఘిస్తున్న శ్రీ చైతన్య స్కూల్

● పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



**భద్రాచలం, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆమె మండిపడ్డారు. భద్రాచలంలో కార్పొరేట్ సంస్థగా పేరుందిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం విద్యా దోపిడీకి పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. రాజుపేట కాలనీలో గోడం ను ఏర్పాటు చేసుకొని నర్సరీ నుండి పదవ తరగతి వరకు రూ. 15000 -20000 వరకు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద బుక్స్ సంబంధిత స్టడీ మెటీరియల్స్ అమ్ముతున్నారని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్లో ఎటువంటి మెటీరియల్స్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీ చేసిన శ్రీ చైతన్య యాజమాన్యం మాత్రం చెవుటోడి ముందు శంఖముదినట్టు వ్యవహరిస్తున్నరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఉండి కూడా చట్టాలను ఉల్లంఘించి విద్యా వ్యాపారానికి వడిగడుతున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవటం పలు అనుమానాలకు తావిస్తున్న యని ఆమె అన్నారు ఒక విద్యా సంస్థ నుండి సంవత్సరం ఆదాయం విద్యార్థుల నుండి కోట్ల రూపాయలు ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

# గుడుంబా స్థావారాలపై విరుచుకుపడ్డ పోలీసులు

● జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు



మహబూబాబాద్ ,విశాలభారతి: జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 42 కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే 1,60,800 రూపాయల విలువ చేసే 402 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 11,10,000 రూపాయల విలువ చేసే 11100 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 142 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 42 కేసులు నమోదు చేసి, 402 లీటర్ల నాటు సారా 11100 లీటర్ల బెల్లం చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గుడుంబా స్థావరాలకు చోటు లేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పటిక బెల్లం అక్రమ రవాణా పైన దృష్టి పెట్టాలని అన్నారు. గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని అన్ని గ్రామంలో ప్రజలకు తయారీదారులకు అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు.

# మందుల సామేలుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



**శాలిగౌరారం, విశాలభారతి :** తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలుపై అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పెరమాండ్ల నరేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామేలుకు ఉన్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక కొంత మంది వ్యక్తులు కుట్ర పన్నుతున్నారని, అదే పనిగా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తుందన్నరని అలాటి వ్యాఖ్యలను మానుకోవాలన్నారు. ఎమ్మెల్యేను విమర్శించే వారికి ప్రజలు బుద్ధి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# దుద్దెనపల్లిలో మడలేయ్య స్వామికి ఘనంగా బోనాలు

**సైదాపూర్, విశాల భారతి :** రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీమడేలయ్య స్వామి జాతరను కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో గురువారం రజకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పుచప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా గ్రామ శివారులోని ఆలయానికి చేరుకొని మడేలయ్య స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. భవిష్యత్తులో రజక సంఘం సభ్యులమంతా ఐక్యతతో ఉండి మడలేయ్య స్వామి జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమారపు రాజయ్య,రాజు,సంపత్ కుమార్, స్వామి,రాజయ్య,సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలకు టీడీపీ రాజకీయ చైతన్యాన్ని ప్రసాదించింది





- తెలంగాణ ప్రజలు ముక్కోడిని ఊడగొడితే ఆంధ్ర ప్రజలు తిక్కోడిని ఓడించారు.
- జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి
- ఓయూలో టీడీపీ విజయోత్సవ సంబురాలు

**సికింద్రాబాద్, విశాలభారతి :** తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యాన్ని ప్రసాదించి రాజకీయ అవకాశాలు కల్పించిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ మరియు స్కూల్ ఆఫ్ సిబిఎన్ జాతీయ అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 164 ఎల్లో బెలూన్స్ ఎగురవేసి, ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు పూలు పుష్పాభి షేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం 956 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నన్నూరి నర్సిరెడ్డి , కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు నాటి విద్యార్థి సంఘం నాయకుడు నుంచి నేటి విజనరీ నేతగా అంచెలంచెలుగా ఎదిగారని గాడీల పాలన అంతం చేసిన అన్న ఎన్టీ రామారావు స్ఫూర్తితో తెలంగాణలో తెలుగుదేశం బలోపేతంకై అన్ని వర్గాలు కృషి చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రజలు ముక్కోడిని ఊడగొడితే ఆంధ్ర ప్రజలు తిక్కోడిని ఓడించారని అన్నారు. ముక్కోడు తిక్కోడి నుండి ఆంధ్రా తెలంగాణను రాష్ట్ర ప్రజలు విముక్తి చేశారని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పునర్ వైభవం పునరుత్తేజంతో ముందుకు సాగాలని రాష్ట్రంలో తెలుగుదేశాన్ని బలమైన శక్తిగా తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని రానున్న కాలంలో రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషిస్తుదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ స్కూల్ ఆఫ్ సిబిఎన్ జాతీయ అధ్యక్షులు ఓయూ పరిశోధక విద్యార్థి తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకపక్క పడని వ్యక్తులు వెన్నుపోటు దారులు అంటున్న మరోవైపు కొందరు భార్యని కుటుంబసభ్యులని వ్యక్తిగతంగా ఆరోపిస్తున్న మొక్కవోని దీక్షతో సంకల్ప దీక్షతో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తీసుకొచ్చిన ధీశాలి చంద్రబాబుని అన్నారు. రాష్ట్రంలో అధికారం ఇస్తూ కేంద్రంలో చక్రం తిప్పే అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ , సికింద్రాబాద్ తెదేపా డివిజన్ అధ్యక్షులతో పాటుగా సీబీఎన్ ఫ్యాన్స్ వేమూరి నరేష్ , గణేష్ యాదవ్ , గోపయ్య , గోపీ , గోపీ , సాయి , నాగరాజు , ఓయూ ఉద్యోగులు బియాని జ్ఞానేశ్వర్ , శివ శంకర్ ,విజయ్ కుమార్ , అక్బర్ బేగ్ , రాకేష్ , రాము తో పాటు విద్యార్థులు ,ఉద్యోగులు పాల్గొన్నారు



## బొత్తలపాలెంలో బడిబాట కార్యక్రమం

**పాలకీడు, విశాలభారతి :** మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో మన ఊరు=మనబడి కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు భరణి మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీను మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్సులు పుస్తకాలు విద్యార్థులకు ఇస్తూ ఉన్నదని అదేవిధంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని వారు కోరారు. ప్రైవేటు పాఠశాలలో ఎక్కువ మొత్తంలో ఫీజులు చెల్లిస్తూ తల్లిదండ్రులు అప్పుల బారిన పడకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని తల్లిదండ్రులను కోరారు.

## టెన్త్ లో మండల టాపర్ సిరి వైష్ణవ్యకు ఘన సన్మానం

- రూ.3016 అందజేత




**చిగురుమామిడి, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల వ్యాప్తంగా 10జీపిఏ సాధించిన ఏకైక మాడల్ స్కూల్ విద్యార్థిని దాసరి సిరివైష్ణవ్యకు గురువారం జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపి కొత్త వినీత-శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి రూ. 3016 నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపి మాట్లాడుతూ దాసరి సిరివైష్ణవ్యను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. సిరి వైష్ణవ్య తల్లిదండ్రులను, చదువు చెప్పిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్,ఎంపీడీవో మధుసూదన్, ఎంపీటీసి సభ్యులు మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, పెసరి జమున, కొత్తూరి సంధ్య, అందె స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సత్తయ్యకు అభినందనలు



**తుర్కయంజాల్, విశాలభారతి :** తెలంగాణ కేంద్ర సహకార బ్యాంక్ (టెస్కాబ్ ) నూతన వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తకుర్మ సత్తయ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సత్తయ్యను గురువారం తుర్కయంజాల్ కు చెందిన కుర్మ సంఘం నేతలు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తయ్య రాష్ట్ర స్థాయిలో పదవి చేపట్టడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య, వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శి గుండా నరసింహ, మాజీ అధ్యక్షుడు గుండా లింగమయ్య, కురుమ సంఘం డైరెక్టర్ గుండా రాజు, బండారి బాబు, బంగి లక్ష్మమ్మ, మాజీ వార్డ్ మెంబర్ బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు(గుమ్మడిదల), విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో హానర్ లాబ్స్ సౌజన్యంతో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాలా రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్

**విశాలభారతి,కూకట్ పల్లి :** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడ లో రూ. 90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నాలా రిటర్నింగ్ వాల్ పనులను స్థానిక వెల్ఫేర్ అసోయేషన్ ప్రతినిధులు స్థానిక ప్రజలతో కలిసి అధికారులు డీఇ శ్రీదేవి, ఎఇ పవన్ తో లు పరిశీలించారు. నాల రిటర్నింగ్ వాల్ వల్ల కొద్దిగా ఇల్లు డ్యామేజ్ వల్ల ఇల్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందని స్థానికులు సమస్యని కార్పొరేట్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా నాలా రిటర్నింగ్ వాళ్లు ఉంటేనే బాగుంటదని, అదే విధంగా కంపెనీల సైడ్ ఎక్కువ తీసుకొని, మరో వైపు తక్కువ తీసుకునే విధంగా ప్రజల తరఫున కూడా ఆలోచించమని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాజు,సుదర్శన్ రెడ్డి, బాల నరసింహులు, రాములు, అంజి, రాజు, వెంకటేష్, ఫిరోజ్, సాయి, సాయి కుమార్, లక్ష్మణ్, వెంకటేష్, ఫరూఖ్, యాదగిరి పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను శుభాకాంక్షలు తెలిపిన అదేల్లి రవీందర్



**పటాన్ చెరు,విశాలభారతి :** కేంద్ర మంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేల్లి రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ పదవి బాధ్యతలను స్వీకరించారు. అదేల్లి రవీందర్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలను అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదేల్లి రవీందర్ అన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి ,విశాలభారతి :** ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి %ఎ%ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యాలయం కొరవిలో జరిగిన గుడిసె వాసుల సమావేశ%శీ% లో పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా. ఇండ్లు మంజూరీ చేయక తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల తిర్లాపురం శివారులోని అసైన్డ్ భూమిని గుర్తించి సంవత్సరం క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలచే గుడిసెలను వేయించడం జరిగిందని ఇట్టి భూమిలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, కురియా ల వీరన్న, సత్యనారాయణ, పద్మావతి, నాగమణి, మల్లమ్మ, రుక్మిణి, రజిత, మంగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్కిల్ డెవలప్మెంట్ పోగ్రామ్ కు విశేష స్పందన



**సికింద్రాబాద్,విశాలభారతి :** ఫెర్మెంటేషన్ టెక్నాలజీలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ను గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (పిటిఎన్ఆర్-సిఎఫ్ఆర్డి) లో నిర్వహించారు. నేటి నుండి జూన్ 15 వరకు ఓయూలోని %ఖచీ=-జఖీ=ఐ% లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగమైన ఫెర్మెంటేషన్ టెక్నాలజీ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (పిటిఎన్ఆర్-సిఎఫ్ఆర్డి), సిఎస్ఐఆర్-సిఎస్ఎంసిఆర్ఐ, గుజరాత్ మరియు అబోడ్ బయోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లిమిటెడ్ సిఎస్ఐఆర్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ ఇనిషియేటివ్లో మూడు రోజుల సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ఉంటుందన్నారు. ఈ పాఠ్యప్రణాళిక విద్యార్థులకు కిణ్వ ప్రక్రియ సాంకేతికత యొక్క ప్రాథమిక అంశాలు మరియు ఆచరణాత్మక ఉపయోగాలను నేర్పడానికి కృషి చేస్తోంది అన్నారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం యొక్క అభివృద్ధి చెందుతున్న రంగాలపై సర్టిఫికేట్ కోర్సులను అందించడానికి సిఎస్ఐఆర్-సిఎస్ఎంసిఆర్ఐ, సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, అబోడ్ బయోటెక్, ఒక పరిశ్రమ మరియు ఓయూ అనే విద్యా సంస్థ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ సైన్సు కళశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వీరయ్య, ఈ త్రైపాక్షిక సహకారాలను ఎందుకు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అదనంగా, 2023 విద్యా సంవత్సరం నుండి ఓయూ డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ కొత్త %వీ.వాఎ% ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫెర్మెంటేషన్ టెక్నాలజీలో డిగ్రీ ఈ రకమైన శిక్షణలు విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేసుకోవడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు %ఖచీ=%- సిఎఫ్ ఆర్డీ ఓయూ డైరెక్టర్ ప్రొఫెసర్ శాందిప్తా బుర్గుల, గత 14 సంవత్సరాలలో సాంకేతిక సహాయాన్ని అందించడం ద్వారా ఓయు మరియు అంతకు మించిన పరిశోధకులకు సిఎఫ్ఆర్డీ ఏ విదంగా సహాయం చేసిందో చెప్పారు. గుజరాత్ లో గల సిఎస్ఐఆర్ - సిఎస్ఎంసిఆర్ఐకి చెందిన శాస్త్రవేత్త మరియు సమన్వయకర్త డాక్టర్ సౌరిష్ భట్టాచార్య మాట్లాడుతూ మహమ్మారి సమయంలో టీకాలను భారీగా ఉత్పత్తి చేయడం ద్వారా కోవిడ్ వ్యాక్సిన్ కోసం భారతదేశం దేశం మరియు ప్రపంచం రెండింటి అవసరాలను ఎలా తీర్చగలిగింది అనే దాని గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం యొక్క కన్వీనర్లు, షాలిని మరియు డాక్టర్ హమీదా బీ, చైర్పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, డిపార్ట్మెంట్. మైక్రోబయాలజీ, లైఫ్ సైన్సెస్ చదువుతున్న విద్యార్థులకు ఈ సర్టిఫికేట్ కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. ఇంకా, కోవిడ్ ప్రోబయోటిక్స్, పులియబెట్టిన ఆహారాలు మరియు వినూత్న ఔషధ జీవ అణువుల గురించి ప్రజల జ్ఞానాన్ని పెంచినందున ఈ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ఆవిష్కరణలను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ దశకు ముందుకు తీసుకువెళతాయని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం, 14.06. 2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# సెప్టెంబర్ 27న 'దేవర' గ్రాండ్ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. గురువారం చిత్ర యూనిట్ 'దేవర' మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. అందులో తొలి భాగం 'దేవర: పార్ట్ 1', సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది. ఎంటైర్ ఇండియాలోని సినీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు. తాజా రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌తో 'దేవర' చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్, కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని అభిమానులు,ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# గౌతమ్‌తో సమంత ?

సమంత అమెరికా నుంచి తిరిగొచ్చి నెలలు గడుస్తోంది. కానీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కానీ సమంత కున్న క్రేజ్ తో అవకాశాలు పెద్ద కష్టం కాదు. ఆమె ఆచితూచి అడుగులు వేస్తుంది. కొడితే కుంభ స్థలాన్నే కొట్టలని సీరియస్ గా ఉంది. బాలీవుడ్ లో సీరియస్ గా ట్రై చేస్తుందని చాలా కాలంగా వినిపిస్తుంది కానీ ఇంతవరకూ అక్కడా ఒక్క ప్రాజెక్ట్ కి కూడా అధికారికంగా సైన్ చేసింది లేదు. ఇటు తెలుగులోనూ కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు ఈ నేపథ్యంలో సమంత గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వెలుగులోకి వస్తుంది. మలయాళంలో ఓ సినిమాకి సైన్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. అందులో మమ్ముట్టి కి జోడీగా నటిస్తుందని సమాచారం. ఆ చిత్రాన్ని గౌతమ్ మీనన్ తెరకెక్కిస్తున్నాడు. సామ్ సహా గౌతమ్ కి అక్కడ ఇదే తొలి ప్రాజెక్ట్. ఇంతవరకూ ఇద్దరు అక్కడ సినిమాలు చేసింది లేదు. అయితే ఇక్కడో విషయం చెప్పాలి. ఇదే నిజమైతే గౌతమ్ మీనన్ కే సమంత ఛాన్స్ ఇచ్చినట్లు అవుతుంది. ఎందుకంటే గౌతమ్ మీనన్ కి దర్శకుడిగా పెద్దగా అవకాశాలు రావడం లేదు. దీంతో చాలా కాలంగా ఆయన నటుడిగా కొనసాగుతున్నాడు. చిన్న చిన్న పాత్రలు సైతం పోషిస్తున్నాడు. బేసిక్ గా నటనంటే ఆసక్తే. కానీ ఒకప్పుడు స్టార్ డైరెక్టర్ గా వెలిగిన గౌతమ్ మీనన్ అలాంటి పాత్రలు పోషించడం ఆశ్చర్యకరం. ఇలాంటి ఫేజ్ లో సమంత మళ్లీ అతనితో సినిమా చేయడం ఇంట్రెస్టింగ్. సమంతని ఇండస్ట్రీకి పరిచయం చేసింది గౌతమ్ మీనన్ అన్న సంగతి తెలిసిందే. `ఏమాయ చేసావే` సినిమాతో ఆయనే హీరోయిన్ గా టాలీవుడ్ లో లాంచ్ చేసాడు. ఆ సినిమా పెద్ద విజయం సాధించడంతో సమంత క్రేజీ బ్యూటీగా మారిపోయింది. ఒక్క విజయం సమంత జీవితాన్నే మార్చేసింది. అక్కడ నుంచి తమిళ్ లోనూ స్టార్ హీరోయిన్ గా ఫేమస్ అయింది. అక్కినేని ఇంట కోడలి స్థానాన్ని సైతం కట్టబెట్టింది. చైతన్యతో విడిపోవడం అన్నది వేరే సంగతి అనుకోండి.



# ZEE5 ఒరిజినల్ సిరీస్ పరువు పెద్ద సక్సెస్ అవ్వాలి

**ప్రీ లాంచ్ ఈవెంట్‌లో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్**

గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ ప్రై.లి. బ్యానర్ మీద విష్ణు ప్రసాద్ లగ్గిశెట్టి, సుస్మిత కొణిదెల నిర్మించిన ZEE5 ఒరిజినల్ సిరీస్ 'పరువు'. సిద్దార్థ్ నాయుడు, వడ్లపాటి రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకులు. ఈ మూవీలో నాగబాబు, నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య, ప్రణీత పట్నాయక్, బిందు మాధవి, అమిత్ తివారి వంటి వారు ప్రముఖ పాత్రలు పోషించారు. పవన్ సాధినేని షో రన్నర్‌గా రాబోతోన్న ఈ ZEE5 ఒరిజినల్ సిరీస్ జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఇక ఈ క్రమంలో 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నాడు నిర్వహించారు. ఇందులో మొదటి ఎపిసోడ్‌ను అందరికీ చూపించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్‌లో.. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ''పరువు' పైలెట్ ఎపిసోడ్ బాగుంది. నేటి రాత్రి నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. మా ఇంట్లో అందరం కలిసి ఫస్ట్ ఎపిసోడ్ చూశాం. థియేటర్ అయినా, ఓటీటీ అయినా కూడా ఆడియెన్స్ మంచి కాన్సెప్ట్‌లతో వస్తే ఆదరిస్తుంటారు. నేషనల్ వైడ్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఈ పరువు వెబ్ సిరీస్ రాబోతోంది. ఫస్ట్ ఎపిసోడ్ చూసినంత సేపు టైం తెలియలేదు. అప్పుడే అయిపోయిందా? అనేలా ఉంది. విప్లవ్ ఎడిటింగ్ అద్భుతంగా ఉంది. మ్యూజిక్, కెమెరా వర్క్ అదిరిపోయింది. సిరీస్ అంతా కూడా ఎంతో సహజంగా కనిపించింది. షో రైటర్, డైరెక్టర్లకు కంగ్రాట్స్. ముప్పై నిమిషాల కంటెంట్ చూసినా కూడా ఆ ఇద్దరికీ ఎంతో భవిష్యత్తు ఉందని అర్థం మైంది. షో రన్నర్ పవన్ సాధినేని అద్భుతమైన దర్శకులు. పవన్‌కు కంగ్రాట్స్. ఏ ఒక్కరు కూడా కొత్త యాక్టర్‌గా అనిపించలేదు. నరేష్ అగస్త్య అద్భుతంగా నటించారు. ఆయన విలక్షణ నటుడు. నివేదా ఎప్పుడూ డిఫరెంట్ పాత్రలనే ఎంచుకుంటూ వస్తున్నారు. మా నాన్నని ఈ పోస్టర్లో చూస్తే నాకే భయం వేసింది. నేను మా హనీ అక్క కోసం ఇక్కడికి వచ్చాను. అక్క ఎప్పుడూ మా దగ్గర అడ్వాంటేజ్ తీసుకుని అవకాశాలు అడగలేదు. సొంతంగా బిల్డ్ చేసుకుంటోంది. మా అక్కని చూస్తే నాకెంతో గర్వంగా ఉంటుంది. ఈ సిరీస్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.




# సాయి ధన్సిక అంతిమ తీర్పు

శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి ధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అంతిమ తీర్పు'. ఏ. అభిరాం దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని డి. రాజేశ్వరరావు నిర్మించారు. ఈ సినిమా ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుంది. సాయి ధన్సిక ఒక గృహిణిగా ఈ సినిమాలో కనిపించబోతోంది. మిస్టరీ థ్రిల్లర్ గా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు ఎం. అభిరాం, సంగీత దర్శకుడు కోటి పాటలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరో హైలెట్ కానుందని చిత్ర యూనిట్ తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అంతిమతీర్పు చిత్రం జూన్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఫ్యామిలీ అందరూ కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుందని, సాయి ధన్సిక నటన సినిమాకు మెయిన్ హైలెట్ కానుందని నిర్మాత డి.రాజేశ్వరరావు అన్నారు.

# 'డకాయిట్' షూటింగ్‌లో శృతి హాసన్



అడివి శేష్ మెగా పాన్ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. హీరోయిన్‌గా నటిస్తున్న శ్రుతిహాసన్ ఈ షెడ్యూల్‌లో టీమ్‌తో జాయిన్ అయింది. ఈ ఇంపార్టెంట్, మ్యాసివ్ యాక్షన్ షెడ్యూల్‌లో మేకర్స్ లీడ్ కాస్ట్ పై కీలకమైన సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శృతి హాసన్, శేష్‌తో సెల్ఫీని షేర్ చేశారు. డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల కథ, వారు తమ లైఫ్స్‌ని మార్చడానికి వరుస దోపిడీలకు ఏకం కావాలి. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు డివోపీగా పనిచేసిన షానీల్ డియో ఈ సినిమాతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. శేష్, శ్రుతి జంటగా నటిస్తున్న తొలి చిత్రం ఇది. ఈ ప్రాజెక్ట్‌ను సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రజెంట్ చేస్తోంది. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్, షానీల్ డియో ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే కూడా అందించారు. ఈ చిత్రం 2022లో ప్రశంసలు పొందిన 'మేజర్' తర్వాత శేష్ యొక్క సెకెండ్ స్ట్రయిట్ హిందీ మూవీ.



# 'మ్యూజిక్ షాప్ మూర్తి' పెద్ద సక్సెస్ అవ్వాలి..

**ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయి రాజేష్**

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్ బ్యానర్ పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీని నిర్మించారు. శివ పాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. 'మ్యూజిక్ షాప్ మూర్తి' జూన్ 14న విడుదల కానుంది. ఈ క్రమంలో బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలినేని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'ఓవర్సీస్‌లో మా బేబీ సినిమాను హర్ష గారు రిలీజ్ చేశారు. ఆయనకున్న కాన్ఫిడెన్స్ తోనే మా చిత్రం బయటకు వచ్చింది. ఇది హర్ష గారి సినిమా అని నాకు ముందుగా తెలియదు. మనసుతో, ఇష్టంతో, ప్రేమతో ఈ సినిమాను దర్శకుడు తీశాడని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. పవన్ గారి సంగీతం నాకు చాలా ఇష్టం. శ్రీనివాస్ గారు చక్కగా చూపించారు. చాందినీ గారు అద్భుతమైన నటి. ఈ చిత్రంతో ఆమెకు మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను. అజయ్ ఘోష్‌కు ఇప్పుడు మంచి రోజులు వచ్చాయి. ఎలాంటి పాత్రైనా ఆయన నటించగలరు. ఈ టీంకు మంచి బ్రేక్ రావాలి. ఈ మూవీ పెద్ద సక్సెస్ అవ్వాలి' అని అన్నారు. శివ పాలడుగు మాట్లాడుతూ.. 'మా చిత్రం అందరికీ వంద శాతం నచ్చుతుంది. 12th ఫెయిల్ సినిమా వచ్చి పెద్ద హిట్ అయింది. అదొక ఇన్‌స్పిరేషనల్ స్టోరీ. లాపతా లేడీస్ అనే సినిమా వచ్చింది. అది కూడా పెద్ద విజయాన్ని సాధించింది. అదొక ఎమోషనల్ డ్రామా. మా చిత్రం కూడా ఇన్‌స్పిరేషనల్‌గా, ఎమోషనల్‌గా ఉంటుంది. అందరికీ మా చిత్రం నచ్చుతుంది. మా టీం లేకపోతే ఈ చిత్రం ఇంత బాగా వచ్చేది కాదు. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇది చిన్న చిత్రం కావొచ్చు.. కథ, ఎమోషన్, ఆర్టిస్టుల పర్ఫామెన్స్ మాత్రం చాలా పెద్దగా ఉంటుంది. అందరూ ఎంజాయ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది. జూన్ 14న మా సినిమాను చూసి ఆదరించండి' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.